నమస్తే తెలంగాణ | DISTRICT SUPPLEMENT

# సూర్యాపేట

ఆదివారం 29 అక్టోబర్ 2023
SUNDAY, OCTOBER 29, 2023 | SURYAPET | పేజీలు : 12 PAGES



బీఆర్ఎస్ పార్టీ అధినేత, ముఖ్యమంత్రి కేసీఆర్ ఆదివారం సూర్యాపేట జిల్లాకు రానున్నారు. కోదాడ, తిరుమలగిరిలో బీఆర్ఎస్ నిర్వహిస్తున్న ప్రజా బహిరంగ సభలకు ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించనున్నారు. ముందుగా కోదాడ పట్టణంలోని కట్టకొమ్ముగూడెం బైపాస్‌లో ఏర్పాటు చేస్తున్న ప్రజా ఆశీర్వాద సభకు హాజరై, అటు నుంచి తిరుమలగిరి పట్టణంలో నిర్వహించే తుంగతుర్తి నియోజకవర్గ సమర శంఖారావానికి చేరుకుంటారు. స్వరాష్ట్రంలో అభివృద్ధి, సంక్షేమాన్ని జోడెద్దుల్లా పరుగులు పెట్టిస్తున్న అభిమాన నేత కేసీఆర్‌ను చూసేందుకు ప్రజలు స్వచ్ఛందంగా సిద్ధమవుతున్నారు. పెద్దఎత్తున తరలి రానుండడంతో రెండు చోట్లా ఆ మేరకు ఏర్పాట్లు చేశారు. శనివారం తిరుమలగిరిలో సభా ఏర్పాట్లను ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్, కోదాడలో సభా స్థలిని ఎమ్మెల్యే బొల్లం మల్లయ్యయాదవ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవీందర్‌రావు, పార్టీ నియోజకవర్గ మాజీ ఇన్‌చార్జి కన్మంతరెడ్డి శశిధర్‌రెడ్డి, ఎస్పీ పరిశీలించారు. తిరుమలగిరి సభ అనంతరం సీఎం కేసీఆర్ ఆలేరులో బహిరంగ సభకు హాజరు కానున్నారు.

– కోదాడ/ తిరుమలగిరి, అక్టోబర్ 28

# నేడు జిల్లాకు సీఎం కేసీఆర్

- కోదాడ, తిరుమలగిరిలో బహిరంగ సభలు
- ముఖ్య అతిథిగా హాజరై ప్రసంగించనున్న గులాబీ బాస్
- స్వచ్ఛందంగా తరలి వచ్చేందుకు సిద్ధమవుతున్న జనం
- అందుకు తగ్గట్టే రెండు చోట్లా పూర్తి ఏర్పాట్లు
- ఏర్పాట్లను పర్యవేక్షిస్తున్న ఎమ్మెల్యేలు గాదరి కిశోర్ కుమార్, బొల్లం మల్లయ్యయాదవ్
- తిరుమలగిరి నుంచి ఆలేరు సభకు సీఎం కేసీఆర్

6,7లో..



కోదాడలో సీఎం కేసీఆర్ సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే మల్లయ్య యాదవ్, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి, బీఆర్ఎస్ నేత శశిధర్‌రెడ్డి



తుంగతుర్తిలో సీఎం కేసీఆర్ సభా ఏర్పాట్లను పరిశీలిస్తున్న ఎమ్మెల్యే గాదరి కిశోర్‌కుమార్




దేవరకొండలో కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి, వేదికపై ఎమ్మెల్యే రవీంద్రకుమార్, బీఆర్ఎస్ నేతలు అమిత్‌రెడ్డి, బిల్యానాయక్

## కాంగ్రెస్‌కు ఓటేస్తే మళ్లీ చీకటే..

3లో..

**కర్ణాటకలో కరెంటు రెండు గంటలు కూడా ఇస్తలేరు**

**గ్యాస్ సిలిండర్ ధర రూ.1200 చేసిన ఘనత మోడీదే**

**రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి**

'కాంగ్రెస్ పార్టీకి ఓటేస్తే రాష్ట్రంలో మళ్లీ చీకటి రోజులే. ఆరు గ్యారంటీలు అని చెప్తున్న ఆ పార్టీ నేతలు.. అధికారంలో ఉన్న కర్ణాటక, రాజస్థాన్, ఇతర రాష్ట్రాల్లో ఎందుకు అమలు చేయడం లేదు. కర్ణాటకలో 24గంటల విద్యుత్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చాక చేతులెత్తేశారు.' అని రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రి గుంటకండ్ల జగదీశ్‌రెడ్డి అన్నారు. దేవరకొండ పట్టణంలో శనివారం నిర్వహించిన బీఆర్ఎస్ నియోజకవర్గ ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. రూ.500 ఉన్న గ్యాస్ సిలిండర్ ధరను రూ.1200కు పెంచిన ఘనత ప్రధాని మోదీదే అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అభివృద్ధి, చేపట్టిన సంక్షేమ పథకాలను ప్రజలకు వివరించాలని కార్యకర్తలకు సూచించారు. – దేవరకొండ, అక్టోబర్ 28

## కాంగ్రెస్‌లో కోమటిరెడ్డి ముసలం

**రాజగోపాల్‌రెడ్డికి టికెట్‌పై ఫైర్**



సంస్థాన్ నారాయణపురం మండలం గుజ్జ గ్రామంలో రాజగోపాల్‌రెడ్డి ఫొటో దహనం చేస్తున్న కృష్ణారెడ్డి వర్గీయులు

- మునుగోడు నియోజకవర్గంలో దిష్టిబొమ్మల దహనం
- రాజగోపాల్‌రెడ్డి దుర్మార్గుడు.. బుద్ధి చెప్తామని ఆగ్రహం
- పరాయిగడ్డ నుంచి వచ్చి ఇక్కడ పెత్తనమేంటంటూ
- కృష్ణారెడ్డి వర్గీయుల భేటీ
- కచ్చితంగా మునుగోడు బరిలో ఉంటా : చలమల్ల
- ఉదయపూర్ డిక్లరేషన్ అంటూ బీసీలకు మొండిచెయ్యి
- ఉమ్మడి నల్లగొండ జిల్లాలో ఒక్క టికెట్‌తోనే సరిపెట్టిన కాంగ్రెస్

7లో..

## నాడు కరువు నేల నేడు సిరుల మాగాణం

- స్వరాష్ట్రంలో మారిన తుంగతుర్తి నియోజకవర్గ రూపురేఖలు
- ఆరు దశాబ్దాల్లో జరుగని అభివృద్ధి తొమ్మిదిన్నరేండ్లలోనే..
- కాళేశ్వరం జలాలతో బీడు భూములు సస్యశ్యామలం
- నాడు 18వేలు.. నేడు 1,12,210 ఎకరాల్లో వరి సాగు
- రూ.6వేల కోట్లతో అభివృద్ధి, సంక్షేమ పథకాలు

4లో..

## సరిహద్దులో ప్రగతి జెండా

- స్వరాష్ట్రంలో రూ.2,400 కోట్లతో కోదాడ నియోజకవర్గం అభివృద్ధి
- కాళేశ్వరం జలాలతో 18వేల ఎకరాలకు పైగా బీడు భూములు సస్యశ్యామలం
- రూ.200 కోట్లతో రోడ్లకు మహర్దశ
- రూ.110 కోట్లతో కోదాడ మున్సిపాలిటీ సుందరీకరణ
- రూ.390 కోట్లతో ఇంటింటికీ మంచినీరు

5లో..